ప్రజాశక్తి
సోమవారం 8 ఏప్రిల్ 2024 | 5 | అనంతపురం





అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ఎన్నికల నియమావళి అమలు తప్పనిసరి

కలెక్టర్ డా॥వినోద్‌కుమార్, ఎస్పీ అమిత్‌బర్దర్

ప్రజాశక్తి-వజ్రకరూరు

సాధారణ ఎన్నికల్లో ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్, ఎస్పీ అమిత్‌బర్దర్‌లు అధికారులకు సూచించారు. ఆదివారం ఉరవకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల సన్నద్ధతపై సంబంధిత సెక్టోరియల్ అధికారులు, తహశీల్దార్‌లు, పోలీసు అధికారులతో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఎక్కడా ఫిర్యాదులు వచ్చినా వెంటనే అధికారులు స్పందించాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా విధులు నిర్వర్తించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఎన్నికలను ఎన్నికల కమిషన్ చాలా దగ్గర నుంచి పర్యవేక్షిస్తోందన్నారు. అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువుల రవాణా జరగకుండా చూడాలన్నారు. ఎఫ్ఎస్‌టి టీంలో పోలీస్ అధికారులు, ఇతర శాఖల అధికారులు సీజర్స్ నమోదు చేపట్టాలన్నారు.

ఓటేయడం పౌరుల బాధ్యత : కలెక్టర్

జరగబోయే సాధారణ ఎన్నికలు-2024లో ప్రతి ఒక్కరూ ఓటు వేయడాన్ని బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలియజేశారు. ఆదివారం ఉదయం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌తో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు నిర్భయంగా ఓటు వేసేందుకు ముందుకు రావాలన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఎన్నికలు విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.శ్రీనివాసులు రెడ్డి, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ శ్యాంసుందర్ సైనీ, డీఎస్పీ శివభాస్కర్ రెడ్డి, సిఐ రవికుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

◆ గరిష్టంగా 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
◆ సాయంత్రం 7గంటలైనా వడగాల్పులే



బాబోయ్ ఎండలు..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంది. జనం పగటి పూట బయటకు అడుగు పెట్టాలంటే భయపడిపోతున్నారు. గడిచిన రెండు రోజులుగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉన్నాయి. వీటికి తోడు వడగాల్పులు కూడా తోడవడంతో ఇవేం ఎండలు బాబోయే అని జనం అనుకునే పరిస్థితులున్నాయి.

44 డిగ్రీలు నమోదు

అనంతపురం జిల్లాలో శనివారం, ఆదివారం రెండు రోజులు వరుసగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా 44 డిగ్రీలకు తగ్గకుండా రెండు రోజులు ఎండ వేడిమి నమోదవుతూ ఉంది. రాబోయే రెండు రోజులు ఇదే రకమైన వాతావరణ పరిస్థితులుండే అవకాశముందని వాతావరణ శాఖ చెబుతోంది. ఇదే పరిస్థితి ఉంటే బయటకు రావాలంటేనే జనం భయపడిపోతున్నారు. ఉదయం 11 గంటలకే ఎండ వేడిమి అధికంగా ఉంటోంది. మధ్యాహ్నం సమయాల్లో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాయంత్రం ఏడు గంటలైనా వడగాల్పులు ఉంటూనే ఉన్నాయి. సాయంత్రం ఏడు గంటలకుపైగానే జనం బయటకు వస్తున్నారు. ఇదే సమయంలో సార్వత్రిక ఎన్నికలు కూడా రావడంతో అభ్యర్థులు ఇంటింటి ప్రచారాలకే వెళ్లాలంటే కూడా ఇబ్బంది పడుతున్నారు. ఉదయం ఏడు నుంచి 11 గంటల్లోపు ముగించేసుకుంటున్నారు. తిరిగి సాయంత్రం ఐదు నుంచి రాత్రి వరకు ప్రచారాలు చేస్తున్నారు.

శీతలపానీయాలకు పెరిగిన గిరాకీ

ఎండ తీవ్రత పెరగడంతో శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. సాయంత్రం అయ్యాక బయటకు వచ్చి శీతాలపానీయాల దుకాణాల వద్ద జనం గుమికూడుతున్నారు. జ్యూస్ సెంటర్లలోనూ సాయంత్రం పూట సందడి కనిపిస్తోంది. సాధారణం జరిగే వ్యాపారం కంటే అధికంగా ఉన్నట్టు జ్యూస్ వ్యాపారులు చెబుతున్నారు. ఎసీలు, కూలర్లకు అదే డిమాండ్ పెరిగింది ఎండ తీవ్రత పెరగడంతో ఇళ్లలో తట్టుకోలేక జనం ఎసిలను ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధపడుతున్నారు. దీంతో వాటికి డిమాండ్ పెరిగింది. అంత డబ్బు పెట్టలేని వారు కూలర్లవైపు చూస్తున్నారు.

పడిపోతున్న భూగర్భ జలాలు

ఎండ తీవ్రతకు భూగర్బ జలాలు వడివడిగా పడిపోతున్నాయి. ఇప్పటికే 11 మీటర్ల లోతుకు నీటి మట్టం పడిపోయింది. నీటి మట్టడం పడిపోతుండటంతో బోర్లలోనూ నీరు ఇంకిపోతోంది. దీనిపై ఆధారపడ పంటలు సాగు చేసిన రైతులు పంటను రక్షించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సమస్య కూడా ఉత్పన్నమైంది.

నిర్మానుష్యంగా ఉన్న అనంతపురం తాడిపత్రి ప్రధాన రహదారి



ఉరవకొండలో ఓటు ప్రాధాన్యతను విద్యార్థినులకు వివరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఎన్నికల కోసం ముందస్తు ప్రణాళిక

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-వజ్రకరూరు


ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మందస్తు ప్రణాళికతో జిల్లా అధికారం యంత్రాంగం మొత్తం సిద్ధంగా ఉందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్‌కుమార్ తెలియజేశారు. ఆదివారం ఉరవకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని విధాలా సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్నికల నిర్వహణపై ఆయా నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజలు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయగలిగే ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు. ఎక్కడైనా లోపాలు, ఫిర్యాదులు ఉంటే సీ-విజిల్, హెల్ప్ లైన్, తహశీల్దార్లు, ఎస్‌హెచ్‌ఒలు, ఆర్‌ఒలకు ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అందరి సహకారం అవసరమని కోరారు. అనంతరం ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఉరవకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్, స్ట్రాంగ్ రూమ్‌లని తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పిఒ, ఏపీవోల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా ఉరవకొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎన్నికలు.. అతి పెద్ద పండుగ, దేశానికే గర్వకారణం అంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డుని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా చేపట్టిన స్వీప్ ఫార్మేషన్‌ని విద్యార్థులు ఎంతో చక్కగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, ఈఆర్వో శిరీషా, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో అమతరాజ్, అధికారులు పాల్గొన్నారు.

మేమంతా ఒకటే..

ఒక్కటైన శింగనమల వైసిపి అసమ్మతి నేతలు

ప్రజాశక్తి-నార్పల

శింగనమల నియోజకవర్గ వైసిపి అసమ్మతి నేతలు ఒక్కటయ్యారు. 'మేమంతా ఒక్కటే.. మానమ్మకం నువ్వే జగన్' అంటూ చాటారు. ఆదివారం అనంతపురంలోని ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ కార్యాలయంలో వైసిపి జిల్లా నేతలు, శింగనమల అసమ్మతి నేతలు కలుసుకున్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, అనంతపురం ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, శింగనమల వైసిపి పరిశీలకులు తాడిపత్రి రమేష్‌రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు, వైసిపి అసమ్మతి నేతలు నార్పల సత్యనారాయణ రెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, సాకే రామకృష్ణ, తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి, చెన్నంపల్లి రాజన్న, వెంకట్ రెడ్డి, బోనా నాగలింగారెడ్డి, శెట్టిపల్లి నరసింహారెడ్డి కలుసుకుని చర్చించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గ వైసిపిలో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కుటుంబం అన్నాక మనస్పర్థలు వస్తుంటాయి.. పోతుంటాయన్నారు. అంతమాత్రాన వైసిపికి కోసం పని చేయకుండా ఎందుకు ఉంటామన్నారు. తామంతా జగనన్న కోసం పని చేస్తామన్నారు. జగనన్నని రెండోసారీ ముఖ్యమంత్రిగా చేసేంత వరకూ విశ్రమించకుండా పని చేస్తామన్నారు. శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులును ఎమ్మెల్యేగా అత్యధిక మేజార్టీతో గెలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సాకే రామాంజనేయులు, దుగుమర్రి నారాయణరెడ్డి, రఘువీరారెడ్డి, రామకృష్ణ, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, మధురెడ్డి, గంగిరెడ్డి, బాలిరెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రజారోగ్యంపై ప్రభుత్వం బాధ్యత పెరగాలి

ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రజారోగ్యంపై ప్రభుత్వ బాధ్యత మరింత పెరగాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నగరంలోని ఐఎంఎ హాలులో చర్చా వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య వేదిక అధ్యక్షులు డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నినాదం ప్రకారం 'నా ఆరోగ్యం నా హక్కు' అన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వాలు ఆరోగ్య రంగంలో జిడిపిలో కనీసం 6 శాతం నిధులు కేటాయించాలన్నారు. ప్రస్తుతం 70 శాతం ప్రయివేటు వైద్యుల చేతుల్లో ఉందన్నారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ, బీమా అంటూ కేవలం ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. నిజంగా సామాన్యుడికి కావాల్సింది బీమా కాదని, సరైన జీవన విధానం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ అన్నారు. వీటిపై ప్రభుత్వాలు ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నాయన్నది చాలా ముఖ్యమన్నారు. ఇటీవల షుగర్, బిపి, థైరాయిడ్, క్యాన్సర్, ఫ్యాటీ లివర్, బ్రెయిన్ స్ట్రోక్, ఊబకాయం, పౌష్టికాహారం లోపం వల్ల రక్తహీనత వంటి దీర్ఘకాలిక రోగాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటిలో ముఖ్యంగా టిబి వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రులు, బయటా మందులు దొరకకపోవడం వల్ల అనేకమంది పేదలు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కరోనా వైరస్ సమయంలో ఐసోలేషన్ సెంటర్లు, వైద్య సదుపాయాలు, కరపత్రాల ద్వారా అవగాహన కల్పించినట్లు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి జిడిపిలో 6శాతం ఆరోగ్య రంగానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడానికి, అన్నిరకాల వైద్య సేవలను మెరుగు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రసూన, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వీరభద్రయ్య, రాష్ట్ర నాయకులు ఎజి.రాజమోహన్, టిడిపి నాయకులు ప్రసాద్ రాజారావు ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు దాదా, సిపిఐ నాయకులు జాఫర్పాల్గొన్నారు. ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ మనోరంజన్‌రెడ్డి, కార్యదర్శి డాక్టర్ అభిషేక్‌రెడ్డి, ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ, జన విజ్ఞాన వేదిక, సిఐటియు, ఆశా, అంగన్వాడీ, ఇతర ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రక్తదాన సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో మాట్లాడుతున్న డాక్టర్ కొండయ్య

పిటిసి తరహా భారీ మైదానం ఏర్పాటుకు కృషి

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

నగరంలో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పార్కులు కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తాము అధికారంలోకి రాగానే పీటీసీ తరహాలో భారీ మైదానాన్ని ఏర్పాటు చేస్తామని అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ హామీ ఇచ్చారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పిటిసి మైదానంలో కాఫీ విత్ మార్నింగ్ వాకర్స్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఉదయం స్టేడియం చేరుకుని అక్కడ వాకర్స్‌తో ఉత్సాహంగా వాకింగ్ చేస్తూ ముచ్చటించారు. వాకర్స్ అసోసియేషన్ నాయకులను కలిసి అక్కడున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యువకులతో వాలీ బాల్ ఆడుతూ అందరినీ ఉత్సాహ పరిచారు. యువకులను కలిసి వారి చదువులు ఉద్యోగ అవకాశాల గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ పిటిసి మైదానంలో కనీసం వాకింగ్ ట్రాక్ లేదన్నారు. టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఎలాంటి అభివద్ధి పిటిసిలో కనిపించలేదన్నారు. మార్నింగ్ వాకర్స్ తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటిని అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామన్నారు. ఆహ్లాదాన్ని పంచాల్సిన పార్కులు కనుమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయరామ్‌నాయుడు, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, గంగారాం, ఎర్రగుంట సురేష్, చెక్కా నాగేంద్ర పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కష్టపడేవారికి ప్రముఖ స్థానం

టిడిపిలో కష్టపడే వారికే ప్రముఖ సంస్థ స్థానం కల్పిస్తారని, తానే ఓ ఉదాహరణ అని దగ్గుపాటి అన్నారు. నగరంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులిచ్చి టికెట్ కొనుక్కోవాల్సిన అవసరం గానీ, ఆ పరిస్థితులు గానీ టీడీపీలో లేవన్నారు. అధికార పార్టీలో వర్గపోరు కారణంగా డబ్బులు పెట్టి సీటు కొనుక్కోవాల్సిన సంస్కతి ఉందని విమర్శించారు. సామాన్య కార్యకర్త నుంచి రాప్తాడు ఎంపీపీగా ఎన్నికై తనపై టీడీపీ అధిష్టానం నమ్మకం ఉంచి అనంతపురం అర్బన్ అభ్యర్థిత్వాన్ని కట్టబెట్టిందని దగ్గుబాటి ప్రసాద్ స్పష్టం చేశారు. తనను నాన్ లోకల్ అంటూ అధికార పార్టీ నేతలకు విమర్శలను తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. తాను పక్కాలోకల్ అని తన స్వగ్రామం నగరానికి కూతవేటు దూరంలోనే ఉందన్నారు. పదేళ్లుగా తాను అనంతపురంలోని రాంనగర్‌లో నివాసం ఉంటున్నానని స్పష్టం చేశారు. వైసీపీ నేతలే వలస పక్షులని, అనంతపురం ఎంపీ అభ్యర్థి నాన్ లోకల్ అని, హిందూపురం ఎంపీ అభ్యర్థి కర్ణాటక నుంచి వలస వచ్చిన సంగతి మర్చిపోయారా అంటూ ఎద్దేవా చేశారు.


మార్కింగ్ వాక్ చేస్తున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

'కాలవ'కు మద్దతుగా ఐటి నిపుణుల ర్యాలీ

రాయదుర్గం : టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులుకు మద్దతుగా బెంగళూరు టిడిపి ఫోరమ్ ఆధ్వర్యంలో ఐటీ నిపుణులు ఆదివారం రాయదుర్గంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని టిడిపి నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎన్టీఆర్ విగ్రహం వరకూ సాగింది. అనంతరం పట్టణంలోని 21, 22, 23వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు, జనసేన ఇన్‌ఛార్జి మంజునాథగౌడ, యువ నాయకులు కాలవ భరత్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి ఐటి ఫోరమ్ నాయకులు

ముగిసిన పది మూల్యాంకనం

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ఈనెల ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల (కెఎస్ఆర్)లో జరిగిన పది మూల్యాంకనం ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిణి బి.వరలక్ష్మి ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మూల్యాంకనంకు జిల్లాకు 1.80 లక్షల పది జవాబు పత్రాలు వచ్చాయన్నారు. 950 మంది సిబ్బందితో వీటిని మూల్యాంకనం చేయించామన్నారు. ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా కేంద్రంలో ఏర్పాట్లు చేశామన్నారు. అందరి సమిష్టి సహకారంతో వాల్యూషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు అన్ని వసతులూ కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో డిఇఒ ఏసీలను ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సన్మానించారు.


డిఇఒను సత్కరిస్తున్న ఉపాధ్యాయసంఘం నాయకులు


డప్పుకొడుతున్న నందమూరి బాలకృష్ణ

ఓటర్ల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ సాధిస్తా

◆ వైసిపి పాలనలో రాష్ట్రం వెనుకబాటు ◆ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ


ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం ప్రజల ఆదరాభిమానాలతో మూడోసారి కూడా పురం నుంచి గెలుస్తానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. హిందూపురం కూటమి అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఆయన ఆదివారం నాడు పట్టణంలో జనసేన, బిజెపి, టిడిపి నాయకులతో ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించారు. మందుగా తన నివాసంలో ముఖ్య నాయకులతో మాట్లాడారు. అనంతరం నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో జెవిఎస్ ప్యాలెస్‌లో ఉమ్మడి కార్యాచరణపై విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాలకృష్ణతో పాటు ఎంపీ అభ్యర్థి బికె.పార్థ సారథి, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరుణ్, నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఆకుల ఉమేష్, బిజెపి నాయకులు ఆదర్శ్‌కుమార్, వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని తెలియజేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి కూటమి అభ్యర్థులు గెలిచేలా ప్రచారం నిర్వహించాలని నాయకులక దిశానిర్దేశం చేశార. ఎంపి అభ్యర్థి పార్థసారథి మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో నెలకున్న నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసిన ఘనత బాలయ్యకు దక్కుతుందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో హిందూపురం నియోజక వర్గంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదన్నారు. హిందూపురం నుంచి పోటీ చేసే వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఒకరు బెంగళూరు నుంచి, మరొకరు బళ్లారి నుంచి దిగుమతి అయ్యారన్నారు. ఇలాంటి పార్టీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో దళితులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్ కుమార్, అనీల్ కుమార్, పరిమళ, షఫివుల్లా, చంద్రమోహన్ యాదవ్‌తో పాటు నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా వాహనాల తనిఖీ : ఎస్పీ

ప్రజాశక్తి-వజ్రకరూరు

కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్పీ అమిత్ దర్బర్ సిబ్బందికి సూచించారు. ఆదివారం ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని డొనేకల్లు, విడపనకల్లు, కర్నాటకకు చెందిన చేళ్లగుర్కి చెక్‌పోస్టులతోపాటు పాల్తూరు పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయా చెక్‌పోస్టుల్లో వెహికల్ మూమెంట్ రిజిష్టర్‌ను పరిశీలించారు. ఎన్నికల వేళ కర్ణాటక నుంచి మద్యం, డబ్బు, ఎన్నికల తాయిలాలు అక్రమంగా ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా పార్శిల్, లగేజీ వాహనాలను చెక్ చేయాలన్నారు. అనంతరం పాల్తూరు పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు, తాజా పరిస్థితులు, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కర్నాటక సరిహద్దుల్లో గ్రామాలు ఉండటం వల్ల పక్కాగా నిఘా కొనసాగించాలన్నారు. కర్నాటక లిక్కర్ కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు. బైండోవర్లు సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. పాత నేర చరితులపై నిఘా కొనసాగించాలన్నారు. ఎన్నికల్లో ఎలాంటి ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఉరవకొండ రూరల్ సి.ఐ ప్రవీణ్‌కుమార్, విడపనకల్లు, పాల్తూరు ఎస్ఐలు ఖాజాహుస్సేన్, హుస్సేన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ అమిత్ బర్దర్

జగన్‌రెడ్డిని ఇంటికి పంపేందుకు జనం 'సిద్ధం'

టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా, గుమ్మనూరు


విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-గుంతకల్లు

రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న సిఎం జగన్‌రెడ్డిని ఇంటికి పంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని అనంతపురం టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా లక్ష్మీ నారాయణ, గుమ్మనూరు జయరామ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని టిడిపి నాయకులు ముష్టూరు భాస్కర్ స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ రానున్నది టిడిపి ప్రభుత్వమే అన్నారు. అనంతపురం పార్లమెంటులోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జగన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రైతులు, కార్మికులు, ఉద్యోగులు, యువత ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరిగి నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు అప్పులపాలు అవుతున్నారన్నారు. కరువుతో జిల్లా లో 4లక్షల ఎకరాల్లో పంటలు ఎండి పోయాయన్నారు. అయినా రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తి గా విఫలమైందన్నారు. ఉద్యోగాలు లేక యువత పక్క రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మండల కేంద్రంలో అంబికా ఫౌండేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈసమయంలో చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమ సాధ్యమన్నారు. అనంతరం పలువురు యువకులు టిడిపిలో చేరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ముస్టూరు భాస్కర్ పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీయాలి

గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎండి జి.రఘునాథ్‌రెడ్డి


విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

ప్రజాశక్తి-గుత్తి

క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నీలు ఎంతో దోహదపడతాయని గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ గజ్జల రఘునాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని కాలగడ్డ ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఉన్న క్రీడా మైదానంలో సీజన్-1 యునైటెడ్ ఛాంపియన్స్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఎస్ఆర్ కె బ్లాస్టర్స్ బళ్లారి జట్టు, అనంతపురం ఎడిబి ఎలెవెన్ బి జట్టు తలపడగా ఎస్ఆర్ కె బ్లాస్టర్స్ బళ్లారి జట్టు విజయం సాధించింది. ఆ జట్టు క్రీడాకారుడు చిరంజీవికి మ్యాన్ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన గజ్జల రఘునాథ్‌రెడ్డి విన్నర్స్‌కు రూ.50వేలు, రన్నర్స్‌కు రూ.30వేలు నగదు బహుమతితోపాటు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. 9 రోజులు పాటు నిర్వాహకులు క్రికెట్ టోర్నీ నిర్వహించడం అభినందనీయమన్నారు. మైదానంలో క్రికెట్ టోర్నీలు భవిష్యత్తులో మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోయబ్ స్టీల్స్ నిర్వాహకుడు షేక్షావలి, టిడిపి నాయకుడు పులికొండ, కార్యనిర్వాహకులు ఎ.శ్రీనివాస్ బాబు, డి.రాఘవేంద్ర, ఆర్.కుమార్ (జోషి), టి.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

నార్పలలో దొంగల హల్‌చల్

సెల్‌ఫోన్ దుకాణంలో చోరీ..మరో రెండు దుకాణాల్లో యత్నం

నార్పల : మండల కేంద్రంలో శనివారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. మండల కేంద్రంలోని గూగూడు రోడ్డులోని ఓ మొబైల్ సర్వీసింగ్ దుకాణానికి తాళాలు బద్దలు కొట్టి సెల్‌ఫోన్లు, బ్లూటూత్, తదితర వస్తువులను చోరీ చేశారు. అదేవిధంగా దుగుమరి రోడ్డులోని మరో కిరాణా దుకాణానికి తాళాలు పగల కొట్టారు. కిరాణా దుకాణానికి సెంటర్ లాక్ ఉండడంతో దాని వెనుకే ఉన్న రెండు ఎరువుల గోడౌన్ల తాళాలు పగులగొట్టారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఇది ఆకతాయిల పనే అయి ఉంటుందని ప్రాథమిక నిర్ధారణకు వచ్చామన్నారు. అయితే ఎవరూ భయాందోళన గురికావాల్సిన అవసరం లేదని, రోజూ రాత్రి సమయంలో నార్పల్లో పోలీసులు గస్తీ తిరుగుతున్నామన్నారు. మెయిన్ రోడ్డులో ఉన్న సీసీ కెమెరాలు కూడా పరిశీలిస్తామని, 24 గంటల్లో దొంగలను పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు. కాగా మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులోనే దొంగలు దుకాణాలు పగలగొడుతున్నారంటే మారుమూల నివాసాలు ఉన్న వారి పరిస్థితి ఏంటి అని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

రాయదుర్గంలో చోరీ

రాయదుర్గం : పట్టణంలోని పార్వతీనగర్‌లో శనివారం అర్ధరాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు బీరువాలో ఉంచిన రూ.35 వేల నగదు, మూడు ఉంగరాలు చోరీ చేసినట్లు ఇంటి యజమాని సాదిక్ వాపోయాడు. వాలంటీర్‌గా పనిచేస్తున్న సాదిక్ కుటుంబం రంజాన్ పండుగ సందర్భంగా ఇంటికి తాళం వేసి ప్రార్థన కోసం శనివారం రాత్రి మసీదుకు వెళ్లారు. రాత్రి రెండు గంటలకు తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి ప్రధాన ద్వారం తాళం విరగ్గొట్టి ఉండటం గమనించి లోపలికి వెళ్లి పరిశీలించగా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా రాత్రే ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని డాగ్ స్క్వాడ్ ను పిలిపించనున్నట్లు తెలిపారు.

ముగిసిన చెస్ టోర్నమెంట్


చెస్ టోర్నమెంట్ విజేతలు

ప్రజాశక్తి-అనంతపురం

ఆల్ అనంతపూర్ చెస్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ సంయుక్త సౌజన్యంతో నగరంలోని రఘు సైనిక్ స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర ఓపెన్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్-2024 ఆదివారం విజయవంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 186 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు, టోర్నమెంట్ కోఆర్డినేటర్ గోవిందరాజులు, సీనియర్స్ కోచ్ మెహరాజ్ మాట్లాడుతూ చదరంగం ఆడటం వల్ల మేథో వికాసం కలుగుతుందన్నారు. క్రీడాకారుల సౌకర్యార్థం ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు రాఘవేంద్ర, గురుప్రసాద్, లోకేష్, టోర్నమెంట్ రామసుబ్బారెడ్డి, ఏ1 చెస్ అకాడమీ వ్యవస్థాపకురాలు అమ్మినేని తులసమ్మ, ఇంటర్నేషనల్ ఆర్బీటర్ అమ్మినేని ఉదయ్‌కుమార్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

'కూటమి'తోనే సంక్షేమం, అభివృద్ధి

పయ్యావుల కేశవ్


వృద్ధురాలికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-వజ్రకరూరు

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయంతోనే సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. ఆదివారం ఉరవకొండలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమికి ప్రజాధారణ పెరుగుతోందన్నారు. సిఎం జగన్ అవలంబించిన విధానాలతో మోసపోయిన అన్నివర్గాల వాఉరూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉరవకొండలో అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యం కారణంగా 15 రోజులు, 20 రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా అవుతోందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి కేవలం టిడిపి సహకారంతో తాను చేశానన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల బిల్డింగులు, డిగ్రీ కాలేజీకి సంబంధించిన భూమి ఏర్పాటు, బిల్డింగులు మంజూరు చేయించడం, బాలికల కళాశాల, నింబగల్లు వద్ద మూడవ సమ్మర్ స్టోరేజ్ ఏర్పాటు, పీఏబీఆర్ నుంచి ఉరవకొండకు తాగునీటి పైప్‌లైన్లు వేయడం, ఉదిరిపికొండకు పైప్ లైన్లు ఏర్పాటు, ఉరవకొండలో షాదీఖానా బిల్డింగ్, జైనబ్బీ దర్గా ఆధునీకరణ వంటివి ఎన్నో చేశానన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పట్టణంలోని జెండా కట్ట వీధి, ఉల్లిగడ్డ వారి వీధి, శాంతినగర్, సాయినగర్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌతమ్‌కుమార్, మండల కన్వీనర్ చంద్రశేఖర్, టిడిపి నాయకులు పురుషోత్తం, విజయభాస్కర్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : త్వరలో జరిగే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్‌ను గెలిపించాలని కేశవ్ తనయుడు విజయసింహా విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల పరిధిలోని నక్కలపల్లి, బ్రాహ్మణపల్లి తండా, యలగలవంక తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, నాయకులు కంచరాముడు, విరూపాపల్లి రాధాకృష్ణ, ప్రతాపరెడ్డి, వెంకట్రామిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, అర్జున్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి


మాట్లాడుతున్న రాణీసుస్మిత

కళ్యాణదుర్గంరూరల్ : ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రిటర్నింగ్ అధికారి రాణీసుస్మిత, డీఎస్పీ డి.శ్రీనివాసులు సూచించారు. ఆదివారం స్థానిక ఎస్పీ సీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎపిఒలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. సందేహాలు ఉంటే శిక్షణ కార్యక్రమంలోనే నివృత్తి చేసుకోవాలన్నారు.


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

'తోపుదుర్తి' ఎన్నికల ప్రచారం

అనంతపురం : రామగిరి మండలంలోని పెనుబోలు, కలికివాండ్లపల్లి, గంతిమర్రి గ్రామాలో వైసిపి ఎమ్మెల్యే అభ్యరి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఆయా పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి జగనన్నను సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మ, రాప్తాడు ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్లు కర్రా హనుమంతురెడ్డి, జెడ్పీటీసీ నాగార్జున, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఛైర్మన్లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

ఆత్మకూరు : ఎస్పీ అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు మండల కేంద్రం సమీపంలోని ముట్టాల దారిలో పోలీసులు ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్ఐ మినీర్ అహ్మద్ ఆధ్వర్యంలో వాహనదారులకు అనలైజర్ ద్వారా తనిఖీలు చేశారు.

ముగిసిన ఉచిత వైద్యశిబిరం

అనంతపురం : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రియా ఆసుపత్రి ఆధ్వర్యంలో మూడురోజులుగా నిర్వహిసున్న ఉచిత మెగా వైద్యశిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా రియా ఆసుపత్ర ఛైర్మన్ లక్ష్మీప్రసాద్ తెలిపారు. మూడు రోజుపాటు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ నగరంలోని పాత రజనీబార్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు శిబిరంలో ఉచితంగా డయాబెటిక్ మరియు బిపి స్క్రీనింగ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మోదుపల్లి ఉదయ్‌కుమార్, దేవినేని గీత, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.


చికిత్స చేస్తున్న వైద్యులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : శ్రావణిశ్రీ


పూజలు చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-శింగనమల

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ అన్నారు. ఆదివారం బుక్కరాయసముద్రం మండలంలోని బొమ్మలాటపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, నాయకులు రామలింగారెడ్డి, దేగల కృష్ణమూర్తి చితంబరిదొర, చిదానందనాయుడు, జనసేన మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

గార్లదిన్నె మండలం వెనకచర్ల డ్యాం గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పాండు, పెనకచర్ల, పెనకచర్ల డాం, కొత్తపల్లి గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్త మృతికి నివాళి


ఆర్థికసాయం అందజేస్తున్న గుమ్మనూరు నారాయణ

పామిడి : స్థానిక బెస్త వీధిలో నివాసం ఉంటున్న కొత్తపల్లి పుల్లన్న కుమారుడు విశ్వనాథ్ అనారోగ్యంతో మృతిచెందడంతో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ సోదరులు నారాయణ శనివారం నివాళులర్పించారు. ఇందులో భాగంగా మృతదేహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మకాయల సీన, బొమ్మ మోహన్, నిమ్మకాయల ప్రసాదు, తలారి నాగరాజు, కరూరు శివ, అప్పన్నగారి కుమార్, హోటల్ గోవిందు, అరవ భీముడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

గుత్తి : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఆదివారం టిడిపిలో చేరారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం, ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి, తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ కలిసి గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలోని 20, 24వ వార్డులతో పాటు పలు ప్రాంతాల్లో ఉన్న నాయకులను కలిశారు. కె.ఉబిచెర్ల, పి.ఎర్రగుడి గ్రామాల్లో పలువురు టిడిపిలోకి చేరారు. వారికి గుమ్మనూరు జయరాం కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చంద్రబాబును సీఎంగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.రవితేజ, ప్రతాప్, కోనంకి కృష్ణ, గోరంట్ల నాగరాజు, పి.ప్రభాకర్, పి.సుధాకర్, రంగడు, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలం కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో పలువురు వైసిపి నాయకులు ఆదివారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి ఇన్‌ఛార్జి బాలాజీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో బ్యాల తిప్పయ్య, గౌరవ ముత్యాలు, గౌరవ వెంకటేష్, గౌరవ మల్లన్న, గుజ్జుల రామాంజనేయులు, గుజ్జుల ఓబుళపతి, ఎరుకల లక్ష్మన్న, పి.సతీష్, మాల మధు, పోతిరెడ్డి, పి.లలితమ్మ, ఎం.వెంకటస్వామి, మునయ్య, భానుకోట అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పలువురు వైసిపిలో చేరిక


వైసిపిలో చేరిన పామిడి మండల నాయకులు

ప్రజాశక్తి-పామిడి

మండలంలోని నెమ్మలపల్లి గ్రామానికి చెందిన 40 కుటుంబాలు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరాయి. ఈ సందర్భంగా వారికి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ మీకు అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. వైసిపిలో చేరిన వారిలో భీమలింగ, జి.లింగమయ్య, సంజప్ప, ఆదినారాయణ, చిన్న లింగమయ్య, గంగాధర్, నరసప్ప, సుధాకర్, రాఘవేంద్ర, నారాయణస్వామి, రామాంజనేయులు, కృష్ణబాబు, సురేంద్ర, సుంకన్న, నాగార్జున, నాగేంద్ర, శివలింగ, నారాయణ, సిద్దయ్య, వినోద్, అనిల్‌కుమార్, నాగేష్, ఆంజనేయులు, సురేష్, చిన్న, మల్లికార్జున, రాము, రామాంజనేయులు, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జానకిరామ్‌రెడ్డి, రామచంద్ర, సూరి, వంకరాజు కాలువ సర్పంచి నరసింహులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఆదివారం వైసిపిలో చేరారు. ఈమేరకు వారికి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపిలోకి చేరిన వారిలో సగ్గిలి ఓబులేసు, సగ్గిలిఅశోక్, సగ్గిలి సురేష్, సగ్గిలి అడివప్ప, బండారి సుబ్బయ్య, శీనా నాయక్, కొర్ర రాజేంద్ర నాయక్, కొర్ర నాగేంద్ర నాయక్, పావురాల వలి, కావలి రఘు, బి. వేణు, చెక్కభజన నాగేంద్ర, మాసూద్, పెయింటర్ కిషోర్, రాజు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

మైనార్టీలకు అండగా కాంగ్రెస్

ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి


క్రైస్తవులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

వజ్రకరూరు : క్రైస్తవులు, ముస్లిం మైనారిటీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉరవకొండలోని సిఎస్ఐ చర్చిలో క్రైస్తవులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం పాస్టర్ సంఘం పెద్దలు, క్రైస్తవులతో ఆత్మీయ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి అన్నారు. క్రైస్తవులు, ముస్లింలకు ఎప్పుడూ అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేలా సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

ఇఫ్తార్‌విందు

బొమ్మనహాల్ : మండలంలోని మండల కేంద్రంలో నూరాలి మసీదులో టిడిపి నాయకులు శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మసీదు ముతువల్లి నూర్ మొహమ్మద్ తెలిపారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో పుణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హోటల్ షురూ బాషా, హారున్ బాషా, బళ్లారి బాషా, రహిమాన్‌సాబ్, రహంతుల్లా, రసూల్‌సాబ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం


ఒకచోట కలిసిన పూర్వ విద్యార్థులు

నార్పల : 1992లో నార్పలలో పదో తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు తమతోపాటు కలిసి చదువుకుని ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ముగ్గురు మిత్రులకు ఆర్థికసాయం అందజేసి దాతృత్వం చాటుకున్నారు.. వివరాల్లోకి వెళ్తే.. కొద్దిరోజుల క్రితం 1992 బ్యాచ్ విద్యార్థులందరూ పాఠశాలలో ఆత్మీయక కలయిక ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎవరి శక్తి కొద్దీ వారు డబ్బులు పోగు చేసి ఆ డబ్బుతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న సహచర మిత్రులను ఆదుకోవాలని సంకల్పించారు. ఇందులో భాగంగా ఆదివారం మరోసారి కలుసుకున్న విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న సహచర మిత్రులు పుల్లయ్యకు రూ.25వేలు, కుళ్లాయిబాబుకు రూ.25వేలు, షమీమ్‌కు రూ.25 వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో సోమనాథ్‌బాబు, మల్లెల శివయ్య, అమీర్‌బాషా, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, డొక్కా శ్రీధర్, టోపీవలి, రసూల్ ఖాన్, కిరణ్‌కుమార్, శ్రీనివాసులు, తిరుపాల్, సుబ్బయ్య, శ్రీరాములు, రామానాయుడు, నాగరాజు, రామిరెడ్డి, శివారెడ్డి, ఖాదర్‌ఖాన్, రాము, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'కూటమి' అభ్యర్థిని గెలిపించుకుందాం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల్లో సమన్వయంతో పని చేసి టిడిపి, వైసిపి, బిజెపి కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణను గెలిపించుకుందామని ఎన్‌డిఎ కూటమి నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని అశోక్‌నగర్‌లో ఉన్న భూపాలం ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ సమన్వయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నేతలు భవానీ రవికుమార్, పెండ్యాల శ్రీలత, జయరామిరెడ్డి, గుండాల మురళి, తదితరులు మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. అనంతరం పలువురు టిడిపి నేతల ఇళ్ల వద్దకు వెళ్లి దగ్గుపాటి ప్రసాద్‌కు మద్దతు కోరారు. టిడిపి సీనియర్ నాయుడు రామయ్య చౌదరి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజును కలిసి ప్రచారానికి స్వాగతించారు.


సంఘీభావం తెలుపుతున్న టిడిపి, జనసేన నాయకులు

ఓకే చోట 50వేల వెరైటీలు

'భారత్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎక్స్‌పో'లో ప్రత్యేక ఆఫర్లు - నిర్వాహకులు ఫక్రుద్దీన్





నగరంలో ఏర్పాటు చేసిన భారత్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎక్స్‌పో, (ఇన్‌సెట్‌లో) నిర్వాహకులు ఫక్రుద్దీన్

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారత్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈ ఎక్స్‌పోలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 50వేలకుపైగా హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండీక్రాఫ్ట్‌లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన భారత్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్‌కు అనంత ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. రోజూ ఉదయం 10.30 నుంచి రాత్రి 9:30 గంటల వరకూ ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. ముఖ్యంగా ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో ప్రత్యేక ఆఫర్లు కల్పించినట్లు తెలిపారు. సూరత్ వారి క్లియరెన్స్ సేల్స్ మూడు చీరలు రూ.499కే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి డెబిట్, క్రెడిట్ కార్డ్ కొనుగోలుపై 10 శాతం అదనపు డిస్కౌంట్ అందిస్తున్నామన్నారు. ఎగ్జిబిషన్‌లో విశిష్టమైన కలెక్షన్స్, జ్యువెలరీ, రాజస్థానీ చెప్పులు, బనారస్ చీరలు, పెయింటింగ్స్, బాందినీ చీరలు, లక్నో ఎంబ్రాయిడరీ కుర్తాలు, కార్పెట్లు, ముత్యాలు, వెస్ట్ బెంగాల్ కంతా చీరలు, బెడ్ షీట్స్, కాశ్మీర్ డ్రెస్ మెటీరియల్, బాగల్, పోలీసు డ్రెస్ మెటీరియల్, రాజస్థానీ గాజులు, ఎర్రకోట ఉడెన్ ఫర్నిచర్, తదితర వెరైటీలను ఒకేచోట అమ్మకానికి ఉంచినట్లు తెలిపారు. భారత్ ఎగ్జిబిషన్ జనవరి 28 వరకూ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

పండుగలకు నిత్యావసరాలు పంపిణీ


సరుకులు అందజేస్తున్న నిత్యసురభి ట్రస్టు సభ్యులు

అనంతపురం : ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకుని నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో 41మంది పేద కుటుంబాలకు ఆదివారం నగరంలోని ఆదర్శనగర్‌లో ఉన్న ఆశ్రమం వద్ద నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్‌పర్సన్ నిర్మలమురళి మాట్లాడుతూ సాయి ఆదిత్య కన్స్‌ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ, ట్రస్టు సభ్యుల సౌజన్యంతో పేద కుటుంబాలకు రూ.42,000 ఖర్చుతో 27 రకాల వస్తువులను అందిచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సాయి ఆదిత్య కన్స్‌ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ, ట్రస్టు సభ్యులు సౌధామణి, నాగరాజు, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.